ఆర్‌బిఐ.నం.2006-2007/299

డిబిఒడి. డిఐఆర్. బిసి. 70/13.01.01/2006-07.

మార్చి 30, 2007

అన్ని కమర్షియల్ బ్యాంకులకు,

(ఆర్‌ఆర్‌బి మినహా)

ఆర్యా,

**చెక్కుల ముఖ విలువను సమీప రూపాయికి పూర్ణాంకంగా సవరించడం**

దయచేసి మాచే 'డిపాజిట్లపై వడ్డీ రేట్లు' అనే అంశంపై జులై 1, 2006 నాడు జారీ చేయబడిన ప్రధాన ప్రకటన పత్రం డిబిఒడి. డిఐఆర్. బిసి. 6/13.03.00/2006-07 లోని పేరా నం.19 లో పేర్కొన్న నిబంధనల ప్రకారం అన్ని రకాల వ్యవహారాలలో డిపాజిట్లపై వడ్డీ చెల్లింపుల/అప్పులపై వడ్డీ వసూలు అంశాలతో సహా మొత్తాలను సమీప రూపాయి విలువకు పూర్ణాంక సవరణను చేయవలసిందిగా కోరడమైంది. అనగా 50 పైసలు మరియు అంతకంటే ఎక్కువగా విలువ కలిగి ఉన్న భిన్నాంకాలను తదుపరి రూపాయి విలువకు పూర్ణాంక సవరణ చేయవలిసిందిగా కోరడమైంది. మరియు అదేవిధంగా 50 పైసల కన్నా తక్కువ విలువ కల భిన్నాంకాన్ని వదిలి వేయవలసిందిగాను బ్యాంకులకు సూచనలివ్వడమైంది. అయితే, ఖాతాదారులు జారీ చేసిన చెక్కులు భిన్నాంక ముఖ విలువను కలిగి ఉన్నట్లయితే సదరు చెక్కులను తిరస్కరించడం గానీ, అనాదరణ చేయడం వంటి చర్యలను చేయరాదని బ్యాంకులకు సూచనలిస్తున్నాము.

2. ఇటీవల గుజరాత్ రాష్ట్రంలో అహ్మదాబాద్ హై కోర్టుకు వచ్చిన ఒక కేసులో ప్రభుత్వ ఖాతాకు జమ చేయడానికిగాను సమర్పించబడిన ఒక డ్రాఫ్టు రూపాయి యొక్క భిన్నాంకంతో ఉన్నదనే నెపంతో ఒక బ్యాంకు ఆ డ్రాఫ్టును తిరస్కరించిందని అభియోగం మోపడమైంది. ఈ విషయాన్ని గుజరాత్ హై కోర్టు తీవ్రంగా పరిగణించి పై పేరా 1 లో పేర్కొన్న అంశాల దృష్ట్యా, చట్టంలో నిర్దేశింపబడిన ప్రకారం, తగిన చర్యలను వెంటనే చేపట్టవలసిందిగా భారతీయ రిజర్వు బ్యాంకుకు నిర్దేశించింది. అంతేకాక, చిల్లరతో కూడుకున్న ముఖ విలువ గల చెక్కులను స్వీకరించరాదని అంతర్గతంగా సర్క్యులర్స్‌ను జారీ చేసిన అన్ని బ్యాంకులకు అవసరమైన పక్షంలో ఈ మేరకు తాజాగా నోటిఫికేషన్లు/సూచనలు జారీ చేయవలసిందిగా కూడా కోరింది. చిల్లరతో కూడిన ముఖ విలువ గల చెక్కులు, డ్రాఫ్టుల స్వీకరణకు తిరస్కరించిన బ్యాంకు సిబ్బందిపై కఠిన చర్యలను తీసుకోవాలని కూడా

సూచించడమైనది. కాబట్టి జారీ చేయబడిన, చిల్లర పైసలతో కూడిన ముఖ విలువ గల చెక్కులను, డ్రాఫ్టులను సిబ్బంది తిరస్కరించడం లేదా అనాదరణ చేయడం వంటి పనులను చేయకుండా బ్యాంకులు చూసుకోవలసి ఉంది. ఈ విషయంలో బ్యాంకులు అనుసరిస్తున్న విధానాన్ని సమీక్షించి, ఆ మేరకు అంతర్గత సర్క్యులర్లను జారీ చేసి, సంబంధిత సిబ్బందికి ఈ అంశం పట్ల పూర్తి అవగాహన కలిగేవిధంగా ఈ ఆదేశాలను పాటించినట్లయితే సాధారణ ప్రజలకు ఇబ్బంది కలగకుండా ఉంటుంది. చిల్లర పైసల ముఖ విలువతో జారీ అయిన చెక్కులు/డ్రాఫ్టులను స్వీకరించడానికి సిబ్బంది తిరస్కరించినట్లుగా ఋజువైన పక్షంలో సంబంధిత సిబ్బందిపై బ్యాంకులు తగిన చర్యలను తీసుకోవాలి.

3. ఏ బ్యాంకు అయినా పైన తెల్పిన ఆదేశాలను బేఖాతరు చేసినట్లయితే, బ్యాంకింగ్ రెగ్యులేషన్ చట్టం, 1949 లోని అంశాల ప్రకారం శిక్షార్హులవుతారు.

మీ విశ్వాసపాత్రుడు

(పి. విజయభాస్కర్)

చీఫ్ జనరల్ మేనేజర్